ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 14 .11.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, సమీప బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24 వేల 729 ఓట్ల ఆధీక్యంతో గెలుపొందారు.

2. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తీర్పు తమ బాధ్యతను మరింత పెంచిందని , హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

3. మహిళా స్వయం సహాయ బృందాల తరహాలో కౌమార దశ లోని బాలికల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఫ్రెండ్సిప్ గ్రూప్స్ ప్రారంభించింది.

4. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ఈనెల 24వ తేది లోగా ప్రకటించాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

**BY-ELECTIONS:**

జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, సమీప బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24 వేల 729 ఓట్ల ఆధీక్యంతో గెలుపొందారు. నవీన్ యాదవ్ కు 98 వేల 988 ఓట్లు రాగా, మాగంటి సునీతకు 74 వేల 259 ఓట్లు, బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి 17 వేల 61 ఓట్లు పోలయ్యాయి. జూబ్లీహిల్స్ శాసనసభ్యుడిగా నవీన్ యాదవ్ ఎన్నికైనట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ ధృవీకరణ పత్రాన్ని అందజేయడంతో ఎన్నికల కమిషన్ లాంఛనంగా డిక్లరేషన్ జారీ చేసింది. మొదటి రౌండ్ నుంచి నవీన్ యాదవ్

ఆధిక్యాన్ని ప్రదర్శిస్తునే వచ్చారు. మాగంటి సునీత ఏ దశలోను తన ఆధిక్యాన్ని చాటుకోలేకపోయారు. ఈ విజయం రేవంత్ రెడ్డి ప్రభుత్వం, కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ విజయం కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి., సంక్షేమ పథకాలకు ప్రజల ఆమోదమని పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ను మరోసారి తిరస్కరించి కాంగ్రెస్ కు ప్రజలు నిర్ణయాత్మక విజయాన్ని కట్టబెట్టారని అన్నారు. రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ఇటీవలి ఉప ఎన్నికలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ విజయం లాగానే ప్రజలు కాంగ్రెస్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ విధంగా మద్దతు పలికారని అన్నారు.

**MIDDAY**

**రేవంత్ రెడ్డి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తీర్పు తమ బాధ్యతను మరింత పెంచిందని , హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చే స్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలో విజయం సాధించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... పార్టీ శ్రేణులకు , జూబ్లీహిల్స్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే GHMC ఎన్నికల్లో కూడా ఇదే రకమైన విజయాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రీజినల్ రింగ్‌రోడ్, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి కీలక ప్రాజెక్టులతో అభివృద్ధికి బాటలు వేస్తున్నామని తెలిపారు.

పిటిసి, హైదరాబాద్

**KISHAN REDDY:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమిని విశ్లేషించుకుంటామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రజల తీర్పును గౌరమిస్తామన్నారు. MIM మద్దతు తోనే కాంగ్రెస్ పార్టీ గెలిచిందని ఆయన

ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వం పట్ల అభిమానంతోనే బీహార్ ప్రజలు NDA ని గెలిపించారని, ఊహించని విధంగా భారీ విజయం అందించారని కిషన్ రెడ్డి తెలిపారు.

**PN**

**KTR:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు ఇచ్చిన తీర్పును పార్టీ గౌరవిస్తుందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు తెలిపారు. పార్టీ ఓటమి అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికలో తమ లోటుపాట్లపై ఆత్మావలోకనం చేసుకుంటామని తెలిపారు.

**PN**

**SEETHAKKA:**

మహిళా స్వయం సహాయ బృందాల తరహాలో 15 నుంచి 18 ఏళ్ల లోపు కౌమార దశ లోని బాలికల కోసం కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఫ్రెండ్షిప్ గ్రూప్స్ ప్రారంభించింది. మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క దీన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ గ్రూప్ ల ద్వారా బాలికల్లో అవగాహనను, ఆత్మ విశ్వాసాన్ని, జీవన నైపుణ్యాలను పెంపొందించనున్నట్లు మంత్రి ఈ సందర్భంగా అన్నారు. బాలికలు ఈ కార్యక్రమం ద్వారా సురక్షితంగా, ఆరోగ్యపరంగా ఎదిగి సమాజానికి సేవలందించగలరని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 19 లక్షల 13 వేల మంది కౌమార బాలికలు ఈ బృందాల్లో సభ్యులుగా ఉంటారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్ కూడా పాల్గొన్నారు. ఇప్పటి వరకు 65 వేల 615 మంది బాలికలతో 6 వేల 138 ఫ్రెండ్షిప్ గ్రూప్ లు ఏర్పాటయ్యాయి.

**PN**

**ప్రధాన కార్యదర్శి**

ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి   నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ , మూసి నది సుందరీకరణ , యంగ్ ఇండియా స్కిల్ , స్పోర్ట్స్ యూనివర్సిటి, తదితర ప్రాజెక్టులపై ఆసియా అభివృద్ధి బ్యాంక్ ప్రతినిధి బృందంతో రాష్ట్ర

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఈరోజు తెలంగాణ సచివాలయంలో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అనువైనదని , దేశంలో శీఘ్రగతిన అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని రామకృష్ణారావు ఈ సందర్భంగా అన్నారు.

**ప్రెస్ నోట్**

**బాలల దినోత్సవ వేడుకలు - సీతక్క**

దేశ ప్రథమ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని , హైదరాబాద్, బేగంపేటలోని సెస్ ఆడిటోరియంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు.

**పిటిసి, హైదరాబాద్**

**మంచిర్యాల జిల్లా కలెక్టర్**

బాలల హక్కుల గూర్చి వారికి అర్ధమయ్యేటట్టుగా వివరించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొ ని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

బైట్.... కుమార్ దీపక్

పిటిసి, మంచిర్యాల

**సీపీ విజయ్ కుమార్**

సిద్దిపేట కలెక్ట ర్ కార్యాలయంలో ఈరోజు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఏం. విజయ్ కుమార్ పాల్గొన్నారు.

పీటీసీ, సిద్దిపేట

**గ్రంథాలయ వారోత్సవాలు**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సిరిసిల్ల కేంద్ర గ్రంథాలయంలో జరిగిన వారోత్సవాలలో కేంద్ర గ్రంథ పాలకులు కముటం మల్లయ్య మాట్లాడుతూ....

బైట్ ... కముటం మల్లయ్య

పిటిసి, సిరిసిల్ల

**HC:**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణపై జాప్యం జరగడంపై హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈనెల 24 తేది లోగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని ఆదేశించింది. గ్రామ పంచాయితీల పదవికాలం పూర్తైన ఆరు నెలల్లోగా ఎన్నికలు జరిపి ఉండాలని న్యాయస్థానం తెలిపింది. తాము బిసి రిజర్వేషన్లపై అభ్యంతరాలు వ్యక్తం చేశామే తప్పా, ఎన్నికలు నిర్వహించేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని పేర్కొంది. బీసీ రిజర్వేషన్ల విషయంలో వివాదం ఉన్నవి తప్పా, మిగతా గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్దం చేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం హైకోర్టుకు తెలియజేసింది. ఎన్నికలు నిర్వహించే దశలు, విభజన సరిగ్గా లేదని న్యాయస్థానం తెలిపింది.

**PN**

**ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు**

జోగులాంబ గద్వాల జిల్లా , ఆలంపూర్ నియోజకవర్గంలోని అయిజ పట్టణంలో సింగిల్ విండో కార్యాలయం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యుడు విజయుడు ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పిటిసి, జోగులాంబ గద్వాల

**అఖిలభారత సహకార వారోత్సవాలు**

72వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు అలీ బిన్ అహ్మద్ మాట్లాడుతూ ... రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. ఈనెల 20వ తేది వరకు సహకార సంఘాల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

పిటిసి, ఆసిఫాబాద్

**CRICKET:**

కోల్ కతా లోని ఈడన్ గార్డెన్స్ లో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న పురుషుల మొదటి క్రికెట్ టెస్ట్ మ్యాచ్ లో మొదటి రోజు భారత్ ఒక వికెట్ నష్టానికి 37 పరుగులు చేసింది. తొలుత దక్షిణాఫ్రికా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. మొదటి ఇన్నింగ్స్ లో 159 పరుగులకు ఆలౌట్ అయింది. జస్ప్రీత్ బుమ్రా ఏకంగా 5 వికెట్లు కూల్చగా, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

**NSD**

**COLD WAVE:**

సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చెరువులో నిన్న 9 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. వచ్చే 24 గంటల్లో ఆదిలాబాద్, కొమరమ్ భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో చలి గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**PN**

**BY-ELECTION:** Congress candidate Naveen Yadav has won the Jubilee Hills Assembly by-election, defeating his nearest rival BRS nominee Maganti Sunitha by a margin of 24,729 votes. Naveen Yadav of Congress secured 98,988 votes, while Maganti Sunitha Gopinath (BRS) 74,259 votes and Lankala Deepak Reddy of BJP polled 17,061 votes. The Election Commission issued formal declaration, after which District Election Officer R V Karnan handed over certificate of election, officially confirming Naveen Yadav as MLA from Jubilee Hills. Yadav maintained a clear lead from very first round of counting, steadily widening the gap as the rounds progressed. BRS candidate Maganti Sunitha was unable to gain an edge at any stage. The decisive win has boosted morale of Revanth Reddy government and Congress cadre. Telangana Pradesh Congress Committee President and MLC Mahesh Kumar Goud said by-election result is a clear endorsement of Congress government’s development and welfare agenda. Speaking to the media in Nizamabad, he said the people had delivered a decisive verdict in favour of the Congress and rejected the BRS once again. State Transport and BC Welfare Minister Ponnam Prabhakar said the early trends in the Jubilee Hills by-election reflect the people’s desire for development, much like the mandate delivered recently in the Secunderabad Cantonment bypoll. Speaking to reporters, the minister said voters had rejected BRS, despite attempts to invoke emotional issues and appeal to women’s sentiments. MIDDAY

**SEETHAKKA:** A new initiative aimed at empowering adolescent girls across Telangana was formally launched today. Women and Child Welfare Minister Dasari Anasuya Seethakka inaugurated the state’s first “friendship groups” at a programme held at Praja Bhavan. The friendship groups, designed on the lines of women’s self-help groups, will bring together girls aged 15 to 18 to build awareness, confidence and life skills. Minister Seethakka said goal is to help every adolescent girl grow into a safe, healthy and confident young leader who can contribute meaningfully to society. The groups will focus on health awareness, mental well-being, menstrual hygiene, reducing anaemia, encouraging proper nutrition, cyber safety, prevention of online abuse, skill development, career guidance and financial independence. The initiative covers 19.13 lakh adolescent girls across the State. CERS CEO Divya Devarajan attended the launch event. So far, 6,138 friendship groups have been formed, bringing together 65,615 girls. PN 13

**COLD WAVE:**The lowest minimum temperature of 9 degrees celsius was recorded at Patancheru in Sangareddy district on yesterday day. Meteorological Centre said in its daily weather report cautioned that cold wave conditions are likely to prevail at isolated pockets in Adilabad, Komaram Bheem Asifabad, Nirmal, Sangareddy and Medak districts over the next 24 hours. Minimum temperatures are expected to remain 3 to 4 degrees Celsius below normal at isolated locations across State for next two to three days, the report added. PN7

**KTR:** BRS Working President K.T. Rama Rao said the party respects the mandate given by the people in the Jubilee Hills bypoll. Addressing a press conference after the party's poor performance, Taraka Rama Rao said the BRS will conduct a thorough self-retrospection on the election outcome. PN 4

**HC:** The Telangana High Court today questioned the State government over delays in conducting local body elections and directed it to announce the election schedule by November 24. The court emphasized that panchayat elections must be held within six months of the expiry of their term. The Court observed that it has only raised objections regarding BC reservations and have no objection to conducting the elections. The State Election Commission (SEC) informed the High Court that it plans to conduct elections in villages excluding those with disputed BC reservation. The Court observed that dividing and conducting elections in phases is not appropriate. The bench issued clear orders to the Telangana government to declare the election dates before the end of November 24.PN 10

**CRICKET:** In Men's Cricket, India were ............... for............ wickets in their first innings against South Africa on Day one of the first Test match at Eden Gardens in Kolkata, when reports last came in. Earlier South Africa won the toss and opted to bat first, but the visitors were all out for 159 runs in their first innings. Indian bowlers dominated the innings with Jasprit Bumrah taking five wicket haul, while Mohammad Siraj and Kuldeep Yadav picked up two wickets each. NSD 6

**PIB FACT CHECK :**The Union government has dismissed the digitally altered video circulating on social media which claimed that Prime Minister Narendra Modi is promoting an investment scheme offering easy income daily. The Fact Check Unit of PIB clarified that the video is fake and informed that no announcement of such a scheme has been made by the Government. It has asked citizens to beware of such investment scams. NSD 6

**CCI:** The members of the Telangana Cotton Farmers Association staged a protest at the Cotton Corporation of India (CCI) regional office in Warangal today demanding that the problems faced by farmers in the purchase of cotton be addressed. Speaking to the media on the occasion, the association State convener Bhukya Chandu Naik demanded that the CCI withdraw rules such as Kisan Kapas App registration, the mandatory requirement of 8 to 12 percent moisture content and the seven quintals per acre limit. They said cotton should be purchased irrespective of moisture content, farmers should be allowed to sell the produce freely and 12 quintals per acre should be procured as in the past. PTC/WGL

**KISHAN REDDY:** Union Minister Kishan Reddy said that he will analyze the defeat in the Jubilee Hills by-election. He said that party will respect the public verdict. He made sensational comments saying that the Congress party won only because of the cooperation of AIMIM. He also said the people of Bihar have embraced the leadership of Prime Minister Narendra Modi. The people have given us a huge victory beyond our expectations. PN

**VP-CII SUMMIT:** Vice President C.P. Radhakrishnan today inaugurated the 30th CII Partnership Summit 2025 in Visakhapatnam in Andhra Pradesh. The two-day event is being organised by the Confederation of Indian Industry in partnership with the Government of India and the Andhra Pradesh Government.In his address, the Vice President said India is rapidly emerging as a prosperous nation under Prime Minister Narendra Modi's leadership. He noted that India is on track to become the world's third-largest economy and is growing as a major startup hub. The Vice President said digital infrastructure and e-governance are delivering faster services and helping build a technology-driven economy. The Vice President praised Chief Minister N. Chandrababu Naidu's leadership and urged global investors to seize the opportunity to invest in India and Andhra Pradesh**.(SB) -**

**PREZ CHILDREN'S DAY:** President Droupadi Murmu today interacted with children from various schools and organisations at Rashtrapati Bhavan Cultural Centre on the occasion of Children's Day. In a social media post, President Murmu said that children are the future of the nation, and it is essential to nurture them into confident and responsible citizens. The President also shared some joyful moments with the children, and a few of them sang Vande Mataram and recited poems. NSD



**SITHARAMAN:** The Union government has debunked a video circulating on social media which claimed that Union Finance Minister Nirmala Sitharaman is promoting an investment platform offering easy income. The Fact Check Unit of

PIB clarified that the video is fake and digitally altered. It further informed that no such platform has been endorsed by the Government. The Government also urged citizens to be aware of such investment scams and asked people not to fall for such fake news.  NSD 6

**HEADLINES**

1. Congress candidate Naveen Yadav wins the Jubilee Hills Assembly by-election, defeating his nearest rival BRS nominee Maganti Sunitha by a margin of 24,729 votes.
2. Women and Child Welfare Minister Dasari Anasuya Seethakka inaugurates State's first "friendship groups" at a programme held at Praja Bhavan in Hyderabad.
3. Telangana High Court directs the State government to announce the local Body election schedule by November 24
4. Vice President CP Radhakrishna says India is on track to become the world's third-largest economy and is growing as a major startup hub.

**ORDER**

BY ELECTION – KTR – KISHAN REDDY - SEETHAKKA – PREZ CHILDREN

**BREAK**

CCI – HC – VP CII SUMMIT – PIB FACT CHECK - COLD WAVE – CRICKET – SITHARAMAN – OTHER ITEMS IF ANY….